విశాలాంధ్ర



శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

శనివారం 5 జూలై 2025. 4 పేజీలు

ప్రమీలమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కావలి: కావలి పట్టణం బృందావనంకు చెందిన వేమూరి పెద్దులు సతీమణి వేమూరి ప్రమీలమ్మ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి శుక్రవారం నివాసానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, కావలి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తటవర్తి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేసి భక్తులకు

ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలి:ఇంచార్జ్ కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : రొట్టెల పండుగకు సంబంధించి విధులు కేటాయించిన శాఖలు సమన్వయంతో పనిచేసి విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగ కుండా పటిష్టంగా నిర్వహించాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ కే.కార్తిక్ సంబందిత అదికారులను ఆదేశించారు.శుక్రవారం బారాషాహీద్ దర్గా వద్ద సంబందిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధులు కేటాయించిన అధికారులు విధిగా24/7 విధులు నిర్వహించేలా సిబ్బందిని నియమించాలని, సదరు వివరాలను అందరూ జిల్లా అధికారులకు తెలియ చేయాలన్నారు. మౌలిక వసుతుల కల్పన విషయులో జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఘాట్ల నిర్వహణలోఅలసత్వం వహించారాదన్నారు. సి.సి.టి.విలు అవసరమైనన్ని ఏర్పాటు చేసి ఎప్పటి కప్పుడు మానిటర్ చేయాలన్నారు. పబ్లిక్ అనౌన్స్ సిస్టం ఏర్పాటు చేయాలని. పార్కింగ్ ప్రదేశాలలో కూడా త్వరిత గతిన ఏర్పాటు చేయాలన్నారు. మగ, ఆడ వారికి విడి విడిగా మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, పారిశుద్ధ్యం పనులు ఎప్పటికప్పుడు నిర్వహించాలని, పారిశుధ్య పనికి ఎంత మంది సిబ్బందిని నియమించారని వివరాలు సేకరించారు. ఏదైనా పనులు నిమిత్తం వచ్చే వాహనాలను అనుమతించి, పని అయిపోయిన వెంటనే బయటికి పంపాలన్నారు. విధ్యత్ షార్ట్ సర్యూట్ కలుగ కుండా అవసరామైన పటిష్ట చర్యలు తీసుకోవాలనిసంబందిత శాఖాదికారులుకు సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ ప్రథమ చికిత్సా కేంద్రాలను ఏర్పాటు చేయాలని, సదరు కేంద్రాలను వచ్చే భక్తులకు అందుబాటులో మరియు బాగా కనపడేలా ఉండలాన్నారు. మంచి నీరు అందుబాటులో ఉంచాలన్నారు. పడిన చెత్తను ఎప్పటికప్పుడు శుభ్రపరిచేలా చూడాలన్నారు. అగ్నిమాపక శాఖకు అవసరమైన ఇసుకను అందుబాటులో ఉంచాలన్నారు. స్టాల్స్ ఏర్పాటులో క్రమ పద్దతి పాటించాలని, ప్రణాలికా ప్రకారం ఉండాలన్నారు. విధ్యుత్ అంతరాయం కలుగ కుండా జనరేటర్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. గజ ఈత గాళ్ళను ఘాట్లవద్ద అందుబాటులో ఉంచాలన్నారు.అన్ని ప్రభుత్వ శాఖలు జాగ్రత్త గా విధులు నిర్వహించి రొట్టెల పండుగను విజయవంతం చేయాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, గ్ర్టాఫిక్ జామ్ కాకుండా చూడాలన్నారు. అనంతరం జిల్లా యస్.పి.కృష్ణకాంత్, మునిపల్ కార్పోరేషన్ కమీషనర్ నందన్ లతో కలసి దర్గా , స్వర్ణాల చెరువు వద్ద ఘాట్ లను, బ్యారికేడ్ లఏర్పాటులను సునిశితంగా పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు.

కూటమి ప్రభుత్వంతో ప్రతి ఇంట్లో సంతోషం

- ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ప్రతి ఇంట్లో సంతోషం నింపుతోందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి,టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డితో కలిసి 34వ డివిజన్ ప్రగతి నగర్‌లో సుపరిపాలనలో తొలి అడుగుఇంటింటికి టిడిపి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబుఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నారని చెప్పారు. గత ప్రభుత్వం 10 లక్షల కోట్ల అప్పు పెడితే.. వాటన్నింటినీ సరిచేస్తూ.. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా.. ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని వివరించారు. ప్రతి గ్రామంలో రోడ్లు, డ్రైనేజీలను ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు తొలగించారని పేర్కొన్నారు. రూరల్ నియోజకవర్గంలో ప్రతి చోటా సీసీ రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేసి ప్రజల మనసు చూరగొన్నారని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని ప్రశంసించారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సఫలీకృతుడయ్యారని అన్నారు.అందరి కోసం మంచి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆకాంక్షించారు.రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుఆదేశాలతో ప్రతి ఒక్క నాయకుడు ప్రజల మధ్య ఉన్నారని అన్నారు. 3వ రోజు ప్రగతి నగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్నామని చెప్పారు. అన్ని చోట్లా ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వస్తోందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ కార్యక్రమాలుఅమలు చేస్తున్నారని, అభివృద్ధి పనులు వేగవంతం అవుతున్నాయని ప్రజలు సంతోషంగా చెబుతున్నారన్నారు. ప్రజా నమ్మకాన్ని నిలబెట్టుకునేలా మరింత ముందుకు సాగుతామని ఆయన వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జులు షంషుద్దీన్, సాబీర్ ఖాన్, కో క్లస్టర్ ఇంచార్జ్ చిలకూరి లక్ష్మిరెడ్డి, 34వ డివిజన్ అధ్యక్షులు షేక్ మస్తాన్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించండి

ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : పేదలకు మంచి చేయాలన్న ఏకైక లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఇందుకూరుపేట మండలంలోని డేవిస్ పేట, జగదేవిపేట గ్రామాలలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి,ఎమ్మెల్సీ బీదా రవిచంద్రతో కలిసి ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా ఆమె ప్రజల నుంచి ఇళ్ళు,ఇళ్ల స్థలాలు,పెన్షన్లకు సంబంధించిన వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ ఎక్కడికెళ్ళినా చాలా మంచి ప్రభుత్వమని ప్రజలు ప్రశంసిస్తున్నారన్నారు. సూపర్ సిక్స్ లో భాగంగా ఆర్థిక ఇబ్బందులను అధిగమించి ప్రభుత్వం అమలు చేసిన పెన్షన్ల పెంపు, ఉచిత సిలెండర్లు, తల్లికి వందనం పథకాల గురించి ఆమె ప్రజలకు వివరించారు.విద్యాశాఖామంత్రి లోకేష్ చేపట్టినవిద్యాసంస్కరణలుమంచిఫలితాలిస్తున్నాయన్నారు. గతంలో నాలుగైదు తరగతులకు ఒకే టీచర్ ఉంటే ఇప్పుడు క్లాస్ కు ఒక టీచర్ నియామకం చేసాక ప్రజలు ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చదించేందుకు ఆసక్తి చూపుతున్నారన్నారు. నాణ్యమైన భోజనం,విద్యా కిట్లు అందచేసి ప్రభుత్వ పాఠశాలలను ప్రయివేట్ పాఠశాలతో పోటీ పడేలా అభివృద్ధి చేశారన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడాన్ని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.అన్నదాత సుఖీభవతో పాటు ఆగస్టు 15 నుంచి మహిళలకు ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత బస్సు సోకార్యం కల్పిస్తున్నామన్నారు. త్వరలో పేదలకు ఇళ్ళు, ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామన్నారు. స్థానిక నాయకులు ఇంటింటికి తిరిగి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు ప్రజలకు తెలియచేయాలని కోరారు. కోవూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం %జూ=% నిధులు అందచేస్తూ విపిఆర్ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలకు సహాయం అందిస్తున్న ఎంపి వేమిరెడ్డి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిధన్యవాదాలు తెలియచేసారు. ప్రజాసేవ చేసేందుకే ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి రాజకీయాలలోకి వచ్చారు అని ఎమ్మెల్సీ బీద రవిచంద్ర అన్నారు. ఆమెను అత్యధిక మెజారిటీతో గెలిపించిన ప్రజలకు సేవ చేయడంతో పాటు కోవూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలన్న తపనతో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పని చేస్తున్నారనిఎమ్మెల్సీ బీదా రవిచంద్ర అన్నారు. వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తో కలిసి ఇందుకూరు పేట మండలంలోని డేవిస్ పేట,జగదేవి పేట గ్రామాలలో సుపరిపాలనలోతొలిఅడుగు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ అన్ని నియోజకవర్గాలకు రాష్ట ప్రభుత్వ నిధులు మాత్రమే వస్తుంటే కోవూరు నియోజకవర్గంలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ద్వారా కేంద్ర నిధులు కూడా వస్తున్నాయన్నారు. ప్రతి కార్యకర్త ప్రజలలోనికెళ్లి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను వివరించాలని కోరారు. కోవూరు నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సేవలను ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఇందుకూరుపేట టిడిపి మండల అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, చెచు కిషోర్ యాదవ్, కోడూరుకమలాకర్ రెడ్డి,తన్నీరు మధు, కూకటి వెంకటేశ్వర్లు,రాధయ్య,బొల్లినేని నాయుడు,రవినాయుడు పాల్గొన్నారు.

నెల్లూరు1,2డిపో ల వద్ద ఆర్టీసి ఉద్యోగుల ధర్నా

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం నెల్లూరు-1 డిపో నెల్లూరు -2 గేట్ల వద్ద ధర్నా నిరసన కార్యక్రమాలలో భాగంగా డిపో కమిటీల ఆధ్వర్యంలో ధర్నాలు జరిగాయి ఈ ధర్నా కార్యక్రమాల్లో రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరి జి. నారాయణ రావు , జోనల్ కార్యదర్శి బాబు శామ్యూల్ పాల్గొని ధర్నాను ఉద్దేశించి మాట్లాడారు ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోగతఆరు సంవత్సరాలుగాపెండింగ్లో ఉన్న పదోన్నతులను వెంటనే ఇవ్వాలని, అలాగే ఆగస్టు15 నుంచి ప్రవేశపెట్టే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం కొత్తగా బస్సులను కొనుగోలు చేయాలని, అలాగే అవసరమైన కండక్టర్లను డ్రైవర్లను నియమించాలని, గత కొద్ది నెలల నుండి సంస్థలో రిటైర్ అవుతున్న ఉద్యోగులకు రావాల్సిన ఆర్థికపరమైన రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న లీవ్ ఎన్కాష్మెంట్, డి ఏ అరియర్స్ ను వెంటనే చెల్లించాలని, 12 వ పిఆర్సి కమిషన్ వెంటనే నియమించాలి, ఎసియేషన్ చేసేలోగాతాత్కాలికంగా ఐఆర్ ప్రకటించాలని కోరారు, జిల్లా కార్యదర్శి ఓవి. ప్రసాద్ మాట్లాడుతూ పదోన్నతుల జాప్యం వల్ల ఏర్పడే ఖాళీలను హెడ్ ఆఫీస్ వారి జారీ చేసిన సర్కులర్ ను ప్రామాణికంగా చేసుకొని ఓడినియమించాలని,కాలం చెల్లిన బస్సుల స్థానంలో నూతన బస్సులను ప్రవేశపెట్టాలని,1/2019లో అప్పటి ప్రభుత్వం జారీ చేసిన ఉద్యోగ భద్రతా సర్కులర్ ను యధావి ధిగా అమలు చేయాలని కోరారు , జిల్లా జాయింట్ సెక్రెటరీ బి మల్యాద్రి మాట్లాడుతూ డ్రైవర్ల పై కేఎంపీఎల్ వేధింపులు మానుకోవాలని, బస్సులు డ్యామేజ్ విషయంలో అధిక రికవరీలను చేయరాదని డిపో అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు -1డిపో అధ్యక్షులు పీఎం రావు, నెల్లూరు-2 అధ్యక్ష కార్యదర్శులు జేపించలయ్య, కే ప్రసాదు మరియు జిల్లా కమిటీ నాయకులు అధిక సంఖ్యలో డిపో,గ్యారేజీఉద్యోగులు పాల్గొన్నారు.

బస్టాండ్ లో వసతులు మెరుగుపరుస్తాం

విశాలాంధ్ర ముత్తుకూరు: ముత్తుకూరు ఆర్టీసీ బస్టాండ్ లో రద్దీ పెరిగినందున వసతులను మెరుగుపరుస్తామని ఆర్టీసీ డి పి టి ఓ. రీజినల్ మేనేజర్ షమీమ్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ బస్టాండ్లో ఉన్న వసతులను ఆమె పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ముత్తుకూరు పరిసరాల్లో ప్రాజెక్టులు, పరిశ్రమలు ఏర్పాటు అయినందున బస్టాండ్ లో రద్దీ బాగా పెరిగిందని ఆమె తెలిపారు. అలాగే రద్దీని దృష్టిలో పెట్టుకుని బస్టాండ్ లో వసతులను కూడా మెరుగుపరచడం జరుగుతుందని ఆమె తెలిపారు. ప్లాట్ ఫామ్, బస్టాండ్కు రంగులు వేయించడం జరుగుతుంద, అలాగే మూడు ఫ్యాన్లు కూడా ఏర్పాటు చేస్తామని, మరుగుదొడ్లకు కూడా పెయింటింగ్, అలాగే అదనపు కొళాయిలను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. బస్టాండ్ లో స్కూటర్ స్టాండ్ కూడా ఏర్పాటు చేస్తామని ఆమె తెలిపారు. అలాగే బస్టాండ్ లోని స్టాల్స్ ఓనర్స్ తో ఆమె ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొని రావాలని ఆమె తెలిపారు. అలాగే బస్టాండ్ లో చేసిన మొక్కలను కూడా ఆమె పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టు డిపో ఎస్టి. మస్తానయ్య సివిల్ ఇంజనీర్, బస్టాండ్ కంట్రోలర్ మౌలాలి పాల్గొన్నారు.

విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు జయంతి

విశాలాంధ్ర- కావలి: సామాజికవేత్త మాల కొండారెడ్డి..ఆంధ్రుల ముద్దుబిడ్డ విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు 128వ జయంతి సందర్భంగా కావలి పట్టణం గురుకుల గిరిజన బాలికల పాఠశాల లో శుక్రవారం అల్లూరి సీతారామరాజు జయంతిని నిర్వహించినారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన లోక్ అదాలత్ సభ్యులు ఎం మాలకొండ రెడ్డి మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లాలో జన్మించిన అల్లూరి పాలకొల్లుసీతారామరాజు బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడుతూ మన్యం ప్రాంతంలో గిరిజనులను చైతన్యపరిచి గిరిజనుల హక్కుల కోసం బ్రిటిష్ పాలకులపై పోరాటం నిర్వహించినారు బ్రిటిష్ పాలకులు గిరిజనుల ను అణిచివేస్తూ ఆ ప్రాంతంలో ఉండే అటవీ సంపదను దూసుకు వెళ్తున్న సందర్భంగా పోరాడిన అల్లూరి సీతారామరాజును అరెస్ట్ చేసి చెట్టుకు కట్టేసి కాల్చి చంపినారు అయితే ఆంధ్రులం విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజుని స్ఫూర్తిగా తీసుకొని దేశభక్తిని పెంచుకొని నేటివి విద్యార్థులు యువత దేశ ప్రగతి తోడ్పడాలని కోరినారు ఈ కార్యక్రమానికి పాఠశాల వైస్ ప్రిన్సిపల్ ఝాన్సీ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు ఆంధ్రులకి త్యాగశీలిగా ప్రాణాన్ని త్యాగం చేసిన గొప్ప ధన్యజీవిని అలాంటి గొప్ప దేశభక్తుడిని ప్రజలందరూ కూడా స్మరించుకొని దేశభక్తిని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని విద్యార్థులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొని స్వాతంత్ర సమరయోధులు త్యాగశీలి అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు.

పిల్లల చదువులే పెద్దలకు ఆస్తి

- విద్యార్థుల మధ్య ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర- కందుకూరు : పిల్లల చదువులే వారి తల్లిదండ్రులకు పెద్ద ఆస్తి అని తెలుగుదేశం పార్టీ నాయకులు తల తోటి మస్తాన్ అన్నారు పట్టణంలోని కొత్తపాలెం ప్రభుత్వ పాఠశాలలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పుట్టినరోజు వేడుకలను తల తోటి మస్తాన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు బ్యాగులను, పలకలు, నోట్ పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలను చిన్నారుల మధ్య నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. వారి విద్యా భవిష్యత్తుకు ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించి తోడ్పడాలని కోరారు. టీడీపీ నాయకులు తల తోటి మస్తాన్ మాట్లాడుతూ పిల్లలకు మంచి చదువులు కావాలంటే వారికి కావాల్సిన వసతులు కల్పించి మంచి చదువులు చదివించాలని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆశయం అని ఆయన ఆశయం కోసం పిల్లల చదువులకు కావలసిన వస్తువులను ఆయన పుట్టినరోజు సందర్భంగా అందించడం జరిగిందన్నారు.ప పేదల పక్షపాతి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువ నాయకులు నారా లోకేష్ సహాయ సహకారాలతో కందుకూరు పట్టణ అభివృద్ధికి శ్రీకారం చుడుతూ ప్రజల మన్నులను స్థానిక ఇంటర్ నాగేశ్వరరావు పొందుతూ ముందుకు సాగుతున్నారని ఎమ్మెల్యే ప్రజలకు చేస్తున్న మంచికి కందుకూరు యువత తోడుగా ఉంటుందని ఆయన అన్నారు. అనంతరం ఎమ్మెల్యే పుట్టినరోజు కేకును కట్ చేసి విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సుబ్బారెడ్డి, తెలుగుదేశం యువత రాష్ట్ర కార్యదర్శి బెజవాడ ప్రసాదు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యాదాత డి.ఆర్ జయంతి

విశాలాంధ్ర-కావలి: సందర్భంగా డాక్టర్ రామ్ సెంటర్, విశ్వోదయ ఆధ్వర్యంలో కావలి జొన్నాయిగుంటలోని మూడు అంగనవాడి కేంద్రాలు గాయిత్రి నగర్, జొన్నాయిగుంట,ఇస్లాం పేట సంయుక్త కేంద్రాలలో విశ్వోదయ విద్యాసంస్థల వ్యవస్థాపకులు విద్యాదాత,విద్యా జ్యోతి డాక్టర్ డి.ఆర్ జయంతి ఘనంగా జరిగింది. ఈకార్యక్రమంలో డాక్టర్ రామ్ సెంటర్ డైరెక్టర్ కూనం తాతిరెడ్డి,రామ్ సెంటర్ సభ్యుడు జవహర్ భారతి కాలేజ్ పి.డి ఆర్.ప్రసాద్ రెడ్డి, లోక అదాలత్ సభ్యుడు యం. మాలకొండారెడ్డి, మూడు అంగనవాడి కేంద్రాల టీచర్లు అరుణ, శ్యామల, మంజుల,సచివాలయం కార్యదర్శులు శైలజ, పవనికుమారి, ఎ.యన్.యం.మస్పరిన్,ఆశా కార్యకర్తరత్నం, అంగనవాడీ పిల్లల తల్లిదండ్రులు పాల్గొని డి.ఆర్ కి నివాళులు అర్పించారు.డాక్టర్ రామ్ సెంటర్ డైరెక్టర్ కూనం తాతిరెడ్డి మాట్లాడుతూ డి.ఆర్ నైతిక విలువలకు, మానవతా విలువలకు నిలువెత్తు నిదర్శనమని, లక్షలాది విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపిన విద్యాదాత, విద్యాజ్యోతి అని నివాళులు అర్పించారు.రామ్ సెంటర్ సభ్యుడు,జవహర్ భారతి పి.డి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పేదరిక నిర్మూలనకు విద్యాసంస్థలు స్థాపించారని , డి.ఆర్ ఆశయాలను వివరించి, చదువు ప్రాముఖ్యతను వివరించారు.మాలకొండారెడ్డి మాట్లాడుతూ బాల కార్మికులుగా ఎవ్వరూ వుండరాదని,పిల్లలను బాగాచదివించాలని కోరారు. తదుపరి విద్యార్థులకు విద్యసామగ్రి పలకలు,నోట్ పుస్తకాలు, పెన్సిళ్ళు,రబ్బర్లు పంపిణీ చేయడమైనది . పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

అంగన్వాడీలో ప్లేట్లు నోటు పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర- ముత్తుకూరు: జనసేన బ్రహ్మదేవం బ్రహ్మ దేవం పంచాయతీ లింగాయ పాలెం నాయకులు దగ్గోలు సుమన్ పుట్టినరోజు సందర్భంగా లింగాయపాలెం లోని అంగన్వాడి స్కూల్లో పిల్లలకు స్లేట్లు , నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగిందని జనసేన సర్వేపల్లి నియోజకవర్గం సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు తెలిపారు.సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు గారి అధ్యక్షతన అదే పార్టీకి చెందిన ముత్తుకూరు మండలం బ్రహ్మదేవం పంచాయతీ లింగాయ్య పాలెం నివాసి దగ్గోలు సుమన్ పుట్టినరోజు వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ గుమ్మినేని వాణి భవాని, నాయుడు ,సందూరి శ్రీహరి, ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం, బోలా అశోక, పల్లాల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

రాపూరమ్మకు గ్రామ పొంగళ్ళు

విశాలాంధ్ర-రాపూరు : రాపూరు పట్టణ గ్రామ దేవత అయిన రాపుర మ్మకు గ్రామస్థులు పాల పొంగళ్ళు అత్యంత భక్తి శ్రద్దలతో పెట్టడం జరి గింది. శుక్రవారం నాడు అమ్మవారి ని రకరకాల పుష్పాలతో శోభయ మానంగాఅలంకరించారు.ఉదయం ప్రత్యేక పూజల అనంతరం అమ్మ వారికి, పంచామృత అభిషేకం నిర్వహించారు. భక్తులు ఆలయ ప్రాంగ ణంలో భక్తి శ్రద్ధలతో పాల పొంగళ్ళు పెట్టుకొని, ఆ నైవేధ్యాన్ని అమ్మ వా రికి సమర్పించారు. ఇలా పొంగళ్ళు పెట్టడం వలన గ్రామంలో పాడి పం టలు సమృద్ధిగా పండుతాయని, పశు సంపద అభివృద్ధి చెంది గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటా రని గ్రామస్తుల విశ్వాసం. ఈ కార్య క్రమంలో గ్రామస్థులు అధిక సంఖ్య లో పాల్గొని అమ్మ వారి అనుగ్రహం పొంది, తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ నిర్వాహకులు వచ్చిన భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు.

మీ సేవలు అమూల్యం

వెంకన్నపాలెం గ్రామస్తుల వ్యాఖ్య

విశాలాంధ్ర- తోటపల్లి గూడూరు: తోటపల్లి గూడూరు మండలంలోని వెంకన్న పాలెం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడు కె మారుతి కుమార్ బదిలీ అవుతున్న సందర్భంలో గ్రామస్తులు భావోద్వేగంగా స్పందించారు. వెంకన్నపాలెం గ్రామస్తులు మాట్లాడుతూ పిల్లలను తన పిల్లలవలె భావించి విద్యాబుద్ధులు నేర్పడంలో ఆయనకు సాటి ఎవరూ లేరని తెలిపారు.ఎన్ని సమస్యలు వచ్చినా వాటిని నేర్పుతో,సహనంతో గ్రామస్తుల సహకారంతో, ముందుకు తీసుకెళ్లడంలో మీ చాకచక్యం నచ్చిందని గ్రామ యువకులు మాట్లాడడం విశేషం.మీరు ఎక్కడున్నా ఇదే విధంగా ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని కోరుకుంటున్నామని గ్రామస్తులు ప్రశంసించడం ఆయన ప్రతిభకు తార్కాణం. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో వైద్య విద్యకి తూట్లు : వైఎస్ఆర్సీపీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో శుక్రవారం జరిగిన మీడియా సమావేశం లో జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు ఆశిత్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మోసపూరిత వాగ్దానాలు చేయడం పరిపాటిగా మారింది అన్నారు.కూటమి ప్రభుత్వంవైద్య విద్యలోకి పబ్లిక్ తీసుకురావడం చాలా బాధాకరం అన్నారు. ఈ విదానం ద్వారా వైద్య కళాశాలలు కార్పొరేట్ శక్తుల చేతిలోకి వెళ్లిపోయి ఎంబీబీఎస్ చదువుకోవాలనే పేద విద్యార్థుల కలలు నాశనం అవుతాయి అన్నారు. 80% పూర్తిఅయిన కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేట్ శక్తులకు దారదత్తం చేయడం బాధాకరం అన్నారు.వైద్య కళాశాలలు తాము నిర్వహించలేమని 1800 సీట్లు వెనక్కి తీసుకోవలసిందిగా అని ప్రభుత్వం ఇండియన్ మెడీషియల్ కమిషన్నులేఖరాయడంసిగ్గుచేటుఅన్నారురాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం నెల్లూరు జిల్లా కమిటీ లోని సభ్యులు అదేవిధంగా జిల్లా లోని అన్ని నియోజక వర్గ కమిటీలతో కలిసి విజయవాడ లోని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వీసీని కలిసి వైద్య విద్యార్థుల గోడు వెళ్లబోస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి సతీష్ బాబు,నెల్లూరు రూరల్ అధ్యక్షులు రోహిత్ రెడ్డి, కావలి అధ్యక్షులు పామంజి శ్యామ్, కందుకూరు అధ్యక్షులు అశోక్,సర్వేపల్లిఅధ్యక్షులు హేమంత్,ఆత్మకురు అధక్షులు విష్ణు,వెంకీ తదితరు లు పాల్గొన్నారు.

దేశవ్యాప్తంగా జరుగు సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-రాపూరు : జులై 9న జరు గు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయ్యాలని ఐ ఎఫ్ టి యు ఉమ్మడి నెల్లూరుజిల్లా గౌరవ అధ్యక్షులు డి పి పోలయ్య పిలుపు నిచ్చారు.కేంద్ర ప్రభుత్వం అనుసరి స్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ,కార్మికులకు తీవ్ర నష్టం కలిగించే 4లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జులై 9న జరుగు సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని కోరుతూ ఈ కార్యక్రమంలో ఐఎఫ్టి యు జిల్లా నాయకులు కె చెంగల్ రావు,నాయ కులు బి న వకోటి, డి శ్రీనివాసు లు,ప్రగతి శీల భవన నిర్మాణ కార్మి క సంఘం నాయకులు పి వెంకట రమణయ్య,డి వెంకటేశ్వర్లు, రత్న య్య,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కందుకూరు : ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గారి జన్మదినోత్సవం సందర్భంగా కోవూరు రోడ్ లోని స్వర్ణ స్వయంకృషి దివ్యాం గుల పాఠశాలలో తెదేపా నాయకులు సోమినేని రవీంద్ర సహకారంతో 60 మంది విద్యార్థులకు భోజనాలను ఏర్పాటు చేశారు. ముందుగా కేక్ కట్ చేశారు .కార్యక్రమంలో నెల్లూరు జిల్లా టెలికం బోర్డు డైరెక్టర్ గుర్రం మాల్యాద్రి మాట్లాడుతూ ఎమ్మెల్యే ఇంటూరి జన్మదినోత్సవం సంద ర్భంగా తెలుగుదేశం పార్టీలోని ప్రతి ఒక్క కార్యకర్త కూడా ప్రజలకు సేవ చేయాలనే సదుద్దేశంతో ఉన్నారన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు పి. కోటేశ్వరరావు, ఎం. నర్సింగ రావు, సిహెచ్ ప్రసాద్ ,మాదాల మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు బహుమతులు ప్రదానం

విశాలాంధ్ర-కందుకూరు : నగదు కందుకూరు జిల్లా పరిషత్ బాయ్స్ స్కూల్ లో 1973-74 సంవత్సరం 10 వ తరగతిచదివిన పూర్వ విద్యార్థులు ప్రతీ సంవత్సరం 10 వ తరగతి లో ప్రథమ, ద్వితీయ మార్కులు వచ్చిన వారికి ప్రోత్సహ బహుమతులు ఇచ్చే ఆనవాయితీ ప్రకారం ఈ సంవత్సరం కూడా మిత్ర బృందం బాల, బాలికల కు ప్రోత్సహ బహుమతులు ప్రదానం చేశారు.కందుకూరు బాయ్స్ హై స్కూల్ విద్యార్థి కనుమళ్ళ యువ కిరణ్ 517 మార్కులతో ప్రథమ విద్యార్థిగా నిలిచారు. అతనికి ప్రోత్సహక బహుమతి ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమం లో పూర్వ విద్యార్థులు మంచిరాజు మురళీ, షేక్ సంధాని, ముచ్చెలి ఉమామహేశ్వరరావు, ఉప్పుటూరి వర ప్రసాద్, దామర్ల శ్రీనివాసరావు, ముప్పూరి. సూర్యనారాయణ, బెజవాడ చిరంజీవి శివకుమార్, గోనుగుంట సుబ్రహ్మణ్యం, చలువాది సత్యం, అక్కల ఉమా మహేశ్వరరావు, బొమ్మిశెట్టి కోటేశ్వరరావు, ఉదిమి వెంకట సుబ్బారావు, ఏకాంబరం సత్యనారాయణ,నాగబ్రహ్మం, ముష్తాక్ అహమద్ తదితరులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో చుక్కల దుప్పి మృతి

విశాలాంధ్ర-ఉదయగిరి: గండిపాలెం రహదారిలో శ్రీ మేకపాటి గౌతమ్ రెడ్డి వ్యవసాయ కళాశాల సమీపంలో కుక్కల దాడిలో చుక్కల దుప్పి శుక్రవారం మృతి చెందింది అమార్గాన వెళు తున్న స్థానికులు దుప్పిపై కుక్కలు దాడి చేస్తున్న ఘటనను గమనించి కుక్కలను తరిమి దుప్పిని కాపాడే ప్రయత్నం చేశారు. అప్పటికే కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న దుప్పి మృత్యువాత పడింది. స్థానికుల సమాచారం మేరకు అటవీ శాఖ సిబ్బంది చుక్కల దుప్పి కళేబరాన్ని స్వాధీనం చేసుకున్నారు.

మన్యంవీరుడు అల్లూరి - బిజెపి రాష్ట్ర కార్యదర్శి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : భారత దేశ స్వతంత్ర పోరాటం లొ తనదైన శైలి లొ పోరాటం చేసిన గొప్ప వ్యక్తి ఆయన స్ఫూర్తితో స్వతంత్ర పోరాటం లొ ఎందరో పాల్గొన్నారని ఆయన విరోచ్చిత పోరాటం మరువలేనిదని అన్నారు బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కంది కట్ల రాజేశ్వరి.శుక్రవారం జరిగిన అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలో ఆమే పాల్గొని మాట్లాడుతు మన్యం ప్రజల హక్కుల కోసం,స్వాతంత్ర్యం కోసం పోరాడి 27 ఏళ్ల చిన్న వయసులోనే ప్రాణ త్యాగం చేసిన విప్లవ జ్యోతి అల్లూరి. సీతారామరాజు రెండేళ్ల పాటు బ్రిటీషర్లకు కంటిమీద కునుకులేకుండాచేసిన సీతారామరాజు.తనను నమ్ముకున్న ప్రజల కోసం ప్రాణత్యాగం చేశారని తెలిపారు. ఇలాంటి మహోన్నత వ్యక్తుల జయంతి కార్యక్రమాన్ని స్వతంత్ర పోరాట కేంద్రమైన మన గాంధీ ఆశ్రమంలో జరుపుకోవడం ఆనందదాయకం అన్నారు.ఈ కార్యక్రమంలోఆశ్రమ కన్వీనర్ రవీందర్ రెడ్డి, , మేనేజర్ మనోజ్, హైస్కూల్ విద్యార్థులు గ్రామస్తులుపాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే ఇంటూరి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- కందుకూరు : కందుకూరు మండలం , పందలపాడు గ్రామంలోని జాషువా కాలనీలో కందుకూరు నియోజకవర్గం ఎన్డీఏ కూటమి శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు జన్మదినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసినట్లు నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మోషే మాట్లాడుతూ ఇంటూరి నాగేశ్వరరావు ఎమ్మెల్యేగా గెలిచిన సంవత్సర కాలంలోనే పందలపాడు గ్రామంలో అనేక సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలకు సహకారం అందించాన్నారు. ఈ కార్యక్రమంలో పందలపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు కూనం లక్ష్మీ నారాయణరెడ్డి , తెలుగుదేశం పార్టీ నాయకులు కంజుల రామచంద్రారెడ్డి , గ్రామ పార్టీ మాజీ అధ్యక్షులు కూనం సుబ్బారెడ్డి , కంజుల రంగారెడ్డి , కంజుల వెంకటరెడ్డి , గౌడపేరు సామ్యేలు , గోచిపాతల లింగయ్య , గోచిపాతల దావీదు , గోచిపాతల దాసు , గోచిపాతల యేసురత్నం , వర్ల జోసఫ్ కిషోర్ , వర్ల టార్జన్ , వర్ల ప్రేమ్ కుమార్ , గోచిపాతల బ్రిద్ది , గోచిపాతల అహరోను , వర్ల వినోద్ కుమార్ , గోచిపాతల మహేష్ , గౌడపేరు కార్తీక్ , కందుకూరి శ్రీనివాసులు , కన్నెదారి మాల్యాద్రి పాల్గొన్నారు.

కాగితలపూరులో ఘనంగా మొహరం వేడుకలు

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు మండలం కాగితాలపూరు గ్రామంలో ప్రతి ఏటా మొహరం వేడుకలు అంగరంగ వైభవంగా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. మొహరం వేడుక కాగితాలపూరు లో ప్రసిద్ధి గాంచిన అని అందరికీ తెలిసిందే, ఈ వేడుకల్లో మూడు నాలుగు రాష్ట్రాల నుంచి ముస్లింలు పాల్గొని రక్తం చిందిస్తారు. ఇందులో భాగంగా మొదటిరోజు గురువారం ముస్లిం సోదరులు చిందించారు. చిన్న గుండం కార్యక్రమం నిర్వహించారు.మూడవ రోజు అయిన శనివారం పెద్దగుండం నిర్వహిస్తారని అదేవిధంగా చివరి రోజు ఆదివారం పెద్ద ఎత్తున షియా ముస్లింలు పాల్గొని బ్లేడ్ల తో రక్తం చిందించి నిరసన వ్యక్తం చేస్తారని కమిటీ తెలిపింది. అనంతరం అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ దీపాలతో అలంకరణ మొహ రం వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. ఇతర రాష్ట్రాల నుండే కాక చుట్టుపక్కల ప్రాంతాలైన గూడూరు వెంకటాచలం నెల్లూరు సైతర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ముస్లింలు పాల్గొంటారు.

కంచర్ల రామయ్యకు నివాళులర్పించిన పురందేశ్వరి

విశాలాంధ్ర- కందుకూరు :ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల వ్యవస్థాపకులు, శాసనమండలి ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ తండ్రి కీర్తిశేషులు కంచర్ల రామయ్య (ఈనాడు రామయ్య) చిత్రపటానికి ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కుటుంబాన్ని పరామర్శించారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: పశుపోషకులు, సన్న జీవాల పెంపకం దారులు సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోకూరు పశు వైద్యులు డాక్టర్ ఎస్. సుధాకర్ తెలిపారు. గురువారం వలేటివారిపాలెం మండలం నలదలపూరు గ్రామంలో ఉచిత నట్టల నివారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోకూరు పశు వైద్యులు యస్. సుధాకర్ పాల్గొని సన్న జీవాల రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా దుతూ ప్రస్తుతం హాస్పిటల్ లో అన్నీ రకాల టీకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మన్నం. కృష్ణ, మన్నం.సుబ్బారావు, నవులూరి. కృష్ణయ్య, అత్తోట. సురేష్ అత్తోట. రవి,కాపులూరి. అంకయ్య, నలదలపూరు రైతు సేవా కేంద్రం పశు వైద్యసహాయకులు మనోహర్, దినేష్ మరియు రైతులు పాల్గొన్నారు.

గండిపాలెం పిహెచ్సిలో డెంగ్యూ మాసోత్సవాలు

విశాలాంధ్ర -ఉదయగిరి: మండల పరిధిలోని గండిపాలెం ప్రాథమిక వైద్యశాలలో కీటక జనిత వ్యాధుల నియంత్రణలో భాగంగా డెంగ్యూ మాసోత్సవాలు శు క్రవారం నిర్వహించారు ఈ సందర్భంగా గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా మలేరియా అధికారిని ఈ హుస్సేన్ అమ్మ. తనిఖీ చేశారు ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్ను సందర్శించి రికార్డులను పరిశీలించారు అనం తరం వెంగళరావు నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులకు డెంగ్యూపై అవగాహన కార్యక్రమం ర్యాలీ నిర్వహిం చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజలు ప్రతి శుక్రవారం ఫ్రైడేడ్రై డే కార్యక్రమాన్ని నిబద్ధతతో పాటించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో డాక్టర్ వినీత పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ హసీనా ఎస్ యు ఓ నౌషద్ బాబు సిహెచ్ఓ శివకుమారి ఎం ఎల్ హెచ్ పి మెర్సీ ఎంపిహెచ్ఎం. శ్రీనివాసులు రబ్బానీ. హసన్ అయ్యా.శీను వైద్య సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

సీతారామరాజు 128వ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-ఉదయగిరి: స్థానిక శ్రీ మేకపాటి ప్రభుత్వ వ్యవసాయ కళాశాలలో మన్యం వీరుడు శ్రీ అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు కళాశాల అసోసియేట్ డీన్ కృష్ణారెడ్డి సిబ్బందితో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు బ్రిటీష్ ప్రభుత్వంపై భారతదేశ స్వతంత్రం కోసం పోరాడిన మహావీరుడని కొనియాడారు స్వాతంత్ర పోరాటంలో గర్వించదగ్గ మహా నాయకుడు తెలిపారు కుల వర్గ ప్రాంత తేడా లేకుండా అల్లూరి చేసిన పోరాటం మరువలేనిదన్నారు అన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

జిల్లా జన విజ్ఞాన వేదిక మహాసభలు విజయవంతం చేయండి

విశాలాంధ్ర- ఉదయగిరి : జిల్లా జనవిజ్ఞాన వేదిక మహాసభలు నెల్లూరులోని రెడ్ క్రాస్ కార్యాలయంలో ఆదివారం ఉదయం 9 గంటలకు జరుగునని జన విజ్ఞాన వేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్ దస్తగిరి అహ్మద్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు ఈ కార్యక్రమానికి పట్టణ రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కార్పొరేషన్ కమిషనర్ వై ఆనంద్ జన విజ్ఞాన వేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ నాగేశ్వరావు జన విజ్ఞాన వేదిక గౌరవ అధ్యక్షులు డాక్టర్ సుధాకర్ రెడ్డి జిల్లా సర్వ శిక్ష అభియాన్ ఏపీ సి వెంకటసుబ్బయ్య ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు రాష్ట్రంలో 35 సంవత్సరాల క్రితం డాక్టర్లు ఉపాధ్యాయులు లాయర్లు మేధావులతో జన విజ్ఞాన వేదికను ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు ఈ మహాసభలకు పెద్ద సంఖ్యలు జన విజ్ఞాన వేదిక మేధావులు నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు

ఈ సెట్‌లో 24 వ ర్యాంక్ సాధించిన నిషితకు సన్మానం

విశాలాంధ్ర-రాపూరు : ఈసెట్-2025లో రాష్ట్రస్థాయి 24వ ర్యాంక్ కైవ. సం చెసున్న జెమ్స్ పాఠశాల ఫ్యాకల్టీ అత్యుత్తమ బోధన రాష్ట్ర స్థాయిలో నిలబెట్టింది పూర్వపు విద్యార్థినికి రేవూరు నిషిత ఘనం గా సన్మానించారు.జెమ్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల పూర్వ విద్యార్థి నీ రేవూరు నిషితస్రవంతిని శుక్రవా రం స్కూల్ యాజమాన్యం, సిబ్బం ది విద్యార్థినీ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. విద్యార్థినీ నిషిత ఈ ఏడాది ఈ సెట్-2025లో రాష్ట్ర స్థాయిలో 24వ ర్యాంకు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ నేపథ్యంలో తమ పూర్వపు విద్యార్థి రేవూరు నిషిత స్రవంతికి పుష్పగు చ్ఛం అందించి శాలువాతో స్కూల్ యాజమాన్యం విద్యార్థిని విద్యార్థు ల సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్కూలు ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థి నీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

10వ రెవెన్యూ క్రీడా సాంస్కృతిక మహోత్సవాల నిర్వహణకు

ఎంపీ ఆర్థిక సహాయం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : నెల్లూరు పార్లమెంట్ సభ్యులువేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నెల్లూరు జిల్లాలో 10వ రెవెన్యూ క్రీడా సాంస్కృతిక ఉత్సవాల నిర్వహణ కొరకు 11 లక్షల ఆర్థిక సహాయం చేశారు. ఈ మేరకు శుక్రవారం నెల్లూరులోని తన నివాసంలో అసోసియేషన్ సభ్యులకు చెక్కును అందించారు. ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ ఆనంద్ ఈ నెల 11, 12, 13 తేదీల్లో నెల్లూరు నగరంలోని ఏసి సుబ్బారెడ్డి స్టేడియంలో 10 వ జిల్లా రెవెన్యూ క్రీడా సాంస్కృతిక ఉత్సవాలను నిర్వహించుటకు అనుమతిచ్చారు.జిల్లా రెవిన్యూ క్రీడా సాంస్కృతిక ఉత్సవాలలో పాల్గొనే జిల్లాలోని రెవెన్యూ క్రీడాకారులకు కొన్ని సంవత్సరాలుగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వీపీఆర్ ఫౌండేషన్ తరపున క్రీడా దుస్తులను అందజేస్తున్నారు. గతంలో 2018 లో జరిగిన జిల్లా రెవెన్యూ క్రీడాల్లోనూ2022లో జరిగిన జిల్లా రెవెన్యూ క్రీడల్లోనూ వీపీఆర్ ట్రస్ట్ తరపునే దుస్తులను అందించి రెవెన్యూ ఉద్యోగుల క్రీడాలకు ప్రాధాన్యతనుఇచ్చి ప్రోత్సహించారు. ప్రస్తుతం కూడా పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని రెవెన్యూ శాఖ తరపున కలవగా వారు సానుకూలంగా స్పందించి జిల్లాలోని ంవెన్యూ క్రీడాకారులకు క్రీడా దుస్తులను అందజేయుటకు అంగీకరించి, జిల్లా రెవెన్యూ క్రీడల నిర్వహణకు 11 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా రెవెన్యూ క్రీడా నిర్వహణకు ఆర్థిక సహాయం చేసిన పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కి జిల్లాలోని అందరు రెవిన్యూ ఉద్యోగుల పక్షాన ధన్యవాదాలు తెలియపరిచారు.కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఉదయ భాస్కర్ , తెలుగు గంగ ప్రాజెక్టు స్పెషల్ కలెక్టర్ డి హుస్సేన్ సాహెబ్,రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా రిటైర్డ్ రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

స్కూల్ బస్సులు ఫిట్నెస్ లేకుండా రోడ్డెక్కితే కేసులు తప్పనిసరి

ప్రాంతీయ రవాణా శాఖ అధికారి టీ వీ ఎన్.లక్ష్మి

విశాలాంధ్ర -కందుకూరు : కందుకూరు ప్రాంతీయ రవాణాశాఖ అధికారి టి వి ఎన్ లక్ష్మీ ఆధ్వర్యంలో కందుకూరు మోటార్ వాహనముల తనిఖీ అధికారి జె అనిల్ కుమార్ స్కూల్ కాలేజీ బస్సులు పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగినది. నిబంధనలను అతిక్రమించి నడుపుచున్న 3 బస్సులకు జరిమానాలు విదించుట జరిగినదని తెలియచేశారు. అదేవిధంగా ప్రతి స్కూల్ మరియు కాలేజీ యాజమాన్యాల వారు బస్సులకు ట్యాక్స్ లు విధిగా చెల్లిచవలేనని పర్మిట్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ ధ్రువపత్రాలు చెల్లుబాటులో ఉండేవిధంగా చూసుకోవలేనని అనుభవం కలిగియున్న డ్రైవర్స్ లను మాత్రమే వాహనములు నడుపవలెనని, ప్రతి బస్సులో అటెండెంట్ తప్పనిసరిగా ఉండవలెనని తెలియచేశారు.

కూటమి ప్రభుత్వంతోనే పేదలకు సంక్షేమ పథకాలు : నుడా చైర్మన్ కోటంరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : నిరుపేదల ముంగిటకి సంక్షేమ పథకాలు కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి అన్నారు. సుపరిపాలనలో తొలి ఏడాది కార్యక్రమంలో భాగంగా 16వ డివిజన్లో ఆయన పర్యటించారు. ఇంటింటికి వెళ్లి అందుతున్న సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ఇంటింటికి వెళు తుంటేవారే ఎదురొచ్చి స్వాగతం పలుకుతున్నారనిసంక్షేమ పద కాలు అందుతున్నాయని సంతోషంగా చెబుతున్నారని కోటం రెడ్డి అన్నారు. పెన్షన్ పెంచడంపై అవ్వ తాతలు సంతోషంగా ఉన్నాంన్నారు. చంద్రబాబు ఇచ్చే నాలుగు వేల పెన్షన్ తో హాస్పటల్ ఖర్చులు మందులు తీసుకుంటున్నామని వృద్ధులు చెబుతున్నారని కోటంరెడ్డి అన్నారు. రాష్ట్రంలో చిన్న భిన్నమైన ఆర్థిక వ్యవస్థని చంద్రబాబు గాడిలో పెడుతున్నారని అయన అన్నారు. సంక్షేమం,అభివృద్ధి రెండింటిని ట్రాక్ లో పెడుతు న్నామని వివరించారు. తల్లికి వందనంతో పాటు ఉచిత గ్యాస్, ఆగస్టులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను అమలు చేసే సాహసం చంద్రబాబుకు మాత్రమే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నేతలు సాయి,మురళి,కెవి రెడ్డి ,హనీఫ్,రాజు,గురుకృష్ణ క్రాంతి ,సతీష్ పాల్గొన్నారు.

ఎస్టి కాలనీ స్మశానంలో అభివృద్ధి పనులు

సొంత నిధులు వెచ్చించిన మైనార్టీనేత

విశాలాంధ్ర:-మనుబోలు :మనుబోలు మండలం అక్కంపేట లోని ఎస్టీ కాలనీలో ని స్మశానంలో అభివృద్ధి పనులను టీడీపీ స్టేట్ మైనార్టీ సెక్రటరీ షేక్ అమీర్ భాష లక్ష రూపాయలు పైగా సొంత నిధులతో శుక్రవారం ప్రారంభించారు. ఎస్టీ కాలనీ స్మశానానికి అభివృద్ధి పనులు చేస్తామని సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి స్మశాన అభివృద్ధి పనులు నిర్వహిస్తు న్నారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుండి ఎన్నో ప్రభుత్వాలు మారిన అక్కంపేట ఎస్టి బతుకుల్లో మాత్రం ఎలాంటి అభివృద్ధి లేదని మైనార్టీ నేత, ప్రత్యేక చొరవతో తమ వంతు పాత్ర వహిస్తున్నారు.దీంతో గ్రామంలో ఉన్న 70 కుటుంబాల ఎస్టీలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపాయి. రాబోయే రోజుల్లో ఎస్టీలకు అవసరమైన అభివృద్ధి సంక్షేమ పథకాలు అందేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ అభివృద్ధి పనుల్లో నీటి సం ఘం అధ్యక్షులు కోదండ రామిరెడ్డి, వెణుగోపాల్ రెడ్డి ఉన్నారు.

ప్రజల మద్దతుతో ముందుకు సాగుతున్న ప్రభుత్వం

విశాలాంధ్ర-కావలి: సుపరిపాలనలో తొలిఅడుగు - ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ..భాగంగా కావలి పట్టణం 8వ వార్డు చింతంవారి వీధిలో "డోర్ టు డోర్" కార్యక్రమంలో పాల్గొన్న కావలి శాసనసభ్యులు"దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన వార్డు నాయకులు,ప్రజలు..స్థానికులను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ ప్రజలకు ప్రభుత్వ పథకాలు వివరించి ,కరపత్రాలు అందజేసిన ఎమ్మెల్యే చింతవారి వీధిలో అధికారులతో కలిసి 22 లక్షలతో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే..ఆనందం వ్యక్తం చశారు.

అన్నపూర్ణమ్మకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కావలి: కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి శుక్రవారం కావలి పట్టణంలోని టీచర్స్ కాలనీలో మన్నెమాల కుమార్ రెడ్డి తల్లి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి వారి నివాసానికి వెళ్లి మన్నెమాల అన్నపూర్ణమ్మ భౌతిక ఖాయాన్ని దర్శించి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. ఈ కార్యక్ర మంలో టీడీపీ నాయకులు టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు,టీడీపీ సీనియర్ నాయకులు పమిడి రవికుమార్ చౌదరి,తదితరులు పాల్గొన్నారు.

భూములు ఇచ్చేందుకు

ముక్తకంఠంతో నిరాకరించిన కరేడు రైతులు

నిరసనల మధ్య గ్రామసభ

విశాలాంధ్ర - ఉలవపాడు : ఇండో సోలార్ కంపెనీకి భూములు కేటాయిస్తూ గత నెల 19వ తారీఖున రాష్ట్ర ప్రభుత్వం తరపున నెల్లూరు జిల్లా కలెక్టర్ గెజిట్ల రూపంలో భూముల సేకరణకు నోటిఫికేషన్ విడుదల చేసిన నేపథ్యంలో రాస్తారోకోలతో తీవ్రమైన వ్యతిరేకత ఏర్పడి రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారడంతో రైతులు అండగా వాము పక్షాల నిలిచి వారికి భరోసా కల్పించడంతో అధికారులు ఈరోజు గ్రామ సభ నిర్వహించారు గ్రామసభలో రైతులు తమ ఆవేదనను విన్నపించుకుంటూ సెంటు భూమి కూడా ఇచ్చే ప్రసక్తి లేదని తేల్చి చెప్పారు ఒకరిద్దరు నోరు జారిన తీవ్రంగా ఖండించారు వందల సంఖ్యలో భూములు ఇవ్వమని అర్జీలు రూపంలో సమర్పించారు ఈ సందర్భంగా పలువు రైతులు మాట్లాడుతూ మా పొలాలను మా భూములను మా ఊరిని ఎవరికి కట్టబెట్టే ప్రసక్తే లేదు ఎలాంటి చర్యలు చేపట్టిన మా సమాధులపై మీరు ఫ్యాక్టరీ నిర్మించుకోవాల్సిందే ఒకవేళ మమ్మల్ని కాదని మీరు ముందుకెళ్తే పొలాల గట్టులపైనే ప్రాణ బలిదానానికైనా సిద్ధంగా ఉంటామని ఊరిని కానీ మా పొలాలను కానీ ఇచ్చే ప్రసక్తే లేదని గ్రామ సభ నిర్వహించిన సబ్ కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ రాజశేఖర్ కు ఖరాఖండిగా తేల్చి చెప్పేశారు దీనితో వారు చేసేదేమీ లేక రైతుల చెప్పిన విషయాన్ని వారి మనోవేదనను పై అధికారుల ద్వారా ప్రభుత్వానికి విన్నపిస్తామని వీలైనంతవరకూ రైతులకు మంచి చేసే ప్రయత్నం చేస్తామని తెలిపారు ఈ సందర్భంగా వచ్చిన పలువురు అధికారులు భూమి నిర్ణయించిన ధరల విషయం ప్రస్తావించగా మేము భూముల ఇవ్వమంటే ధరలతో పని ఏమిటని కరాకండిగా అసలు అలాంటి మాటలుగా ప్రస్తావనలేదని అలాంటి మాటలు కూడా మా మధ్య రాని వద్దని రైతులు స్థానికులు గట్టిగా వాదించారు

సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ

విశాలాంధ్ర- కలువాయి : కలువాయి మండలంలోని తోపు గుంట గ్రామానికి చెందిన మోడి బోయిన రమణయ్య అనే వ్యక్తి గుండె సంబంధిత అనారోగ్య కారణంగా ఉన్న విషయం తెలుసు కున్న స్థానిక సీనియర్ టిడిపి నాయకులు గుండపనేని హరిబాబు నాయుడు వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామ కృష్ణ దృష్టికి తీసుకోకపోవడం ఆయనకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా51000 రూపాయల చెక్కును హరిబాబు, రమణయ్యకు అందజేశారు.